పేదలకు చీరలు పంపిణీ



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న బండి రమేష్, జిట్టా రమ్య

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జిట్టా రమ్య ఆధ్వర్యంలో ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పేదలకు చీరలు, చిన్నారులకు కైట్స్ పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ ప్రారంభించారు. వసుంధర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జవహర్ బాల్‌మంచ్ రాష్ట్ర చైర్మన్ రిషికేష్‌రెడ్డి, స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోండి



పీపీఎన్‌క్లేవ్‌లో ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ పీవీ ఎన్‌క్లేవ్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను బస్తీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్ అన్నారు. ఆదివారం పీపీఎన్‌క్లేవ్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కాలనీ సంక్షేమ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, వర్క్‌ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, నాయకులు మల్లేష్ యాదవ్, పీపీఎన్‌క్లే వెల్ఫేర్ అసోసియేషన్ అడ్వైజర్లు వేణుగోపాల్, నారాయణ రావు, అధ్యక్షుడు జగదీష్, ఉపాధ్యక్షుడు రమేష్ యాదవ్, జనరల్ సెక్రెటరీ కృష్ణ, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, కోశాధికారి నైసిల్, కమిటీ సభ్యులు కృష్ణవేణి, అమని కాలనీ వాసులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.40, పచ్చి మిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.40, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.45, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.37, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.48, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.45, ఆలుగడ్డ రూ.32, కీర రూ.31, దోస కాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.65, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.35, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-10, చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.6, చిలగడ దుంప రూ.30, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.320, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.65, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు గోదాదేవి కల్యాణం

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సర్దార్‌పటేల్‌నగర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో భోగి పండుగను పురస్కరించుకొని సోమవారం గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 9 గంటలకు భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1లోని రాజరాజేశ్వరి ఆలయం నుంచి సర్దార్ పటేల్‌నగర్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు ఆండాల్ పూలమాల శోభయాత్ర ఉంటుందని, ఉదయం 10 గంటలకు 8 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు కన్యాదర్శనం, ఉదయం 10.30 గంటలకు గోదాదేవి కల్యాణం, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి అన్న సమారాధన ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

ఈనెల13 నుంచి 15వరకు
జీహెచ్‌ఎంసీ కార్యాలయాలకు సెలవులు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ జోనల్, సర్కిల్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి సోమవారం (13.01.2025) ప్రభుత్వ సెలవు కావడంతో.. ఈనెల 14న సంక్రాంతి సెలవు.. 15న ఆప్షనల్ హాలిడే ఉండడంతో అధికారులు కచ్చితంగా ఉంటారని చెప్పలేమని అధికారులు తెలిపారు. ప్రజలు వివిధ పనుల నిమిత్తం కూకట్‌పల్లి జోనల్, కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలకు రాకపోవడమే మంచిదన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి యథావిధిగా పూర్తిస్థాయిలో కార్యకలాపాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

నేడు ఎస్పీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు

ఫతేనగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ ఎస్పీనగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఈనెల 14న నిర్వహించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.రఘుపతిరెడ్డి ఒక ప్రకటలో తెలిపారు. ఈ నెల 10న నామినేషన్లు, 12న నామినేషన్ల ఉపసంహరణ, నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తయినట్లు ఆయన చెప్పారు. అధ్యక్ష పదవి కోసం బాబ్జీ, కార్తీక్ పోటీ పడుతున్నారని, ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీ, కోశాధికారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ల ఎన్నిక ఏకగ్రీవంగా పూర్తయిందని ఆయన వెల్లడించారు. అధ్యక్షుడి ఎన్నిక కోసం ఈనెల రెయిన్‌బో స్కూల్ సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎన్నిక జరుగుతుందని, ఈ ఎన్నికల్లో 217 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఫలితాలు అదేరోజు మధ్యాహ్నం ప్రకటిస్తామని ఆయన వివరించారు.

జర్నలిస్టుల ఉచిత వైద్యశిబిరానికి స్పందన

హైదర్‌నగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వివేకానందనగర్‌లోని బండారు ఆస్పత్రి యాజమాన్యం జర్నలిస్టుల కోసం ఉచిత గుండె వైద్యశిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరానికి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యం ఎంతో మానసిక ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల పాత్ర సమాజానికి అవసరమన్నారు. ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ సుశృతకుమార్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి పరితపించే జర్నలిస్టుల కోసం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ శిబిరంలో ఈకో, టుడీఈకో, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలతో పాటు గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారు. 60మంది జర్నలిస్టులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ తరుపున ఆస్పత్రి నిర్వాహకులు, వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



మారుతినగర్‌లో వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న 117 కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్‌తో బీఆర్ఎస్ నాయకులు



గూడ్స్‌షెడ్ రోడ్డులో వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి రమేశ్



కేపీహెచ్‌బీ 13వ ఫేజ్‌లోని అశ్విత సీనియర్ సిటిజెన్ అసోసియేషన్‌లో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకలో సీనియర్ సిటిజన్లు

హైదరాబాద్ సిటీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట రోడ్డులోని కేపీహెచ్‌బీ 13 ఫేజ్‌లోని అశ్విత సీనియర్ సిటిజెన్ అసోసియేషన్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. స్వామి వివేకానంద జీవితానికి సంబంధించి ప్రచురించిన పుస్తకాల ద్వారా అనేక విషయాలు నేర్చుకోవాల్సిన అవసరం నేటి యువతరంపై ఉందని అధ్యక్షులు ఎన్.పాపారావు అన్నారు. 1893సెప్టెంబర్ 11న అమెరికా సంయుక్త రాష్ట్రంలో జరిగిన సర్వమత సమ్మేళనంలో స్వామి వివేకానంద చేసిన ప్రసంగం ఎంతో ఉత్తేజకరమైందని, దానికి సంబంధించిన అనేక అంశాలను అశ్విత సభ్యులు గుర్తు చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు ఏవీ శేషగిరి రావు, పి.శ్రీనివాసుల రెడ్డి, సీహెచ్. హరిప్రసాద్, సి.సుదర్శన్, ఎమ్.ఎమ్.రావు, శ్రీకృష్ణ, విశ్వనాథం, ప్రమిత్ కుమార్ రాయ్ పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

కూకట్‌పల్లి/ కేపీహెచ్‌బీకాలనీ/ ఫతేనగర్/ హైదర్‌నగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): భారత దేశ గొప్పతనన్ని ప్రపంచానికి చాటిన మహనుబావుడు స్వామి వివేకనంద అడుగుజాడల్లో నేటి తరం యువత నడుచుకోవాలనీ 117 డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం మూసాపేటలోని మారుతినగర్‌లోఆయన విగ్రహానికి పలువురు బీఆర్ఎస్ నాయకులుపూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ... మహామేదావి అయిన స్వామి వివేకనంద తన ప్రసంగాలతో అగ్రదేశాలను సైతం మెప్పించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, గోపాల్, శైలేశ్, శ్రీనివాస్, పరమేశ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

● మూసాపేట గూడ్స్‌షెడ్ రోడ్డులోని వివేకనంద విగ్రహనికి కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. 100ఏళ్లకు ముందే మనదేశ గొప్పతనాన్ని స్వామి వివేకనందా ప్రపంచానికి చాటి చెప్పారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

● పాపిరెడ్డినగర్‌లోని ఆస్బెస్టస్ కాలనీ పార్కులో స్వామి వివేకనందవిగ్రహనికి పాపిరెడ్డి కాలనీ నాయకులు చట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్‌రెడ్డి, గంగుల రాజిరెడ్డి, రాజయ్య, పర్వతాలు పూలమాల వేసి నివాళులర్పించారు.

● ఫతేనగర్ ఫిష్ మార్కెట్ వద్ద వివేకానందుడి చిత్ర పటానికి కూకట్‌పల్లి హిందూవాహిని కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హిందువాహిని ఫతేనగర్, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు కుమార్, నర్సింహ, హిందూవాహిని ప్రతినిదులు సర్వేష్, విష్ణు, శేఖర్, రాజేంద్రప్రసాద్, శ్రీశైలం, శశిధర్ పాల్గొన్నారు.



వివేకానందనగర్‌లోని స్వామివివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



వివేకానందనగర్‌లోని వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్



వివేక్‌నగర్‌లో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ బాబురావు తదితరులు



స్వామి వివేకా నందుడి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించిన హిందూవాహిని నాయకులు



బాలానగర్ డివిజన్ గండమ్మ ఆలయ గల్లీలో స్వామి వివేకానంద చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీశైలం, శశిధర్‌చ భగవాన్, తదితరులు



కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లో నివాళులర్పిస్తున్న ఆర్ఎస్ఎస్ సంఘ సేవకుడు నర్వ పవన్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రమేస్

పీజేఆర్‌కు నివాళి



పాపిరెడ్డినగర్‌లో పీజేఆర్‌కు నివాళులర్పిస్తున్న 121 నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కాలనీవాసులు



ఆల్విన్‌కాలనీ పీజేఆర్‌నగర్‌లో పీజేఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



పీజేఆర్‌కు నివాళులర్పిస్తున్న పీజేఆర్ ఫౌండేషన్ కూకట్‌పల్లి అధ్యక్షుడు కర్క్ష.నాగరాజుతో వివిధ పార్టీల నాయకులు

కూకట్‌పల్లి/ ఫతేనగర్/ హైదర్‌నగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): పేద ప్రజలకు పీజేఆర్ చేసిన సేవలు మరువలేనివనీ పీజేఆర్ ఫౌండేషన్ కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు కర్క్ష నాగరాజు అన్నారు. మూసాపేట గుడ్‌షెడ్‌రోడ్డులో ఉన్న పీజేఆర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహనికి కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్క్ష పెంటయ్య, బీఆర్ అంబేడ్కర్ అమరజ్యోతి మాజీ అధ్యక్షుడు కర్క్ష స్వామి, బీజేపీ నాయకుడు డాకయ్య, బీఆర్ఎస్ నాయకులు రాము, శివశంకర్, యూత్ కాంగ్రెస్ రాచమల్ల శేఖర్‌గౌడ్, సాయి పాల్గొన్నారు.

● మూసాపేట వడ్డెరబస్తీలో పీజేఆర్ విగ్రహనికి 117డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ పూలమాలాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, నాయకులు గోపాల్, నారాయణ, తుకారం, విష్ణు స్వరూప, వెంకట్, పాండు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

● పాపిరెడ్డినగర్ కాలనీలో 121 డివిజన్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ ఆధ్వర్యంలో పీజేఆర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భూపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, పర్వతాలు, బాల నర్సయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ఆల్విన్‌కాలనీ డివిజ్ పీజేఆర్‌నగర్‌లో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పీజేఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్, వివేకానందనగర్ డివిజన్‌లోని పీజేఆర్ విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ నాయకులతో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేపీహెచ్‌బీ భాగ్యనగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంగళరావు పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీజేఆర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



ఫంక్షన్‌హాల్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్‌లో రూ.2కోట్లతో చేపట్టనున్న ఫంక్షన్‌హాల్, రూ.కోటి అంచన వ్యయంతో చేపట్టబోయే చిల్డ్రన్స్ పార్కు నిర్మాణ పనులను ఆదివారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పీజేఆర్‌నగర్ కాలనీలో చిల్డ్రన్ పార్కు సుందరీకరణ, ఫంక్షన్‌హాల్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. కాలనీవాసుల చిరకాల కోరిక త్వరలో నేరవేరనుందన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, కాశినాథ్‌యాదవ్, సీహెచ్ భాస్కర్, మహేష్, సంతోష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'ఆరంభ టౌన్‌షిప్‌కాలనీ వాసులకు అండగా ఉంటాం'

గచ్చిబౌలి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఆరంభటౌన్‌షిప్‌లో జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన నూతన అసోసియేషన్ ప్రతినిధులను సత్కరించి అభినందనలు తెలిపారు. ఆరంభ టౌన్‌షిప్‌కాలనీ వాసులకు అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరంభటౌన్‌షిప్ అధ్యక్షుడు లక్ష్మయ్య, వైస్‌ప్రెసిడెంట్ సత్యనారాయణరెడ్డి, జనరల్ సెక్రటరీ అనిల్‌కుమార్, జాయింట్ సెక్రటరీ సుధా, ట్రెజరర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి





డివైడర్‌ను ఢీకొన్న బైక్, మృతిచెందిన శివకుమార్

రాజేంద్రనగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి వేళ జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ప్రైవేటు విద్యా సంస్థలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే శివకుమార్(26) అనే యువకుడు దుర్మరణం చెందాడు. బైక్ డివైడర్‌ను ఢీకొనడంతో తలకు బలమైన గాయమై మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలో నివాసం ఉంటున్న శివకుమార్, సంగీత భార్యాభర్తలు. వీరికి ఏడాది క్రితం వివాహం అయింది. శివకుమార్ పాతనగరంలోని ఓ విద్యాసంస్థలో పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి 10 గంటల సమయంలో బుద్వేల్‌లో ఉండే స్నేహితుడి ఇంటికి వెళుతున్నానని చెప్పి బైక్ పై ఇంట్లో నుంచి బయలుదేరాడు. రాత్రి రెండు గంటల వరకు స్నేహితుని ఇంట్లో ఉండి తిరిగి ఉప్పర్‌పల్లి వెళుతుండగా వెటర్నరీ కళాశాల సమీపంలో రోడ్డు డివైడర్‌ను ఢీకొని కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. రాజేంద్రనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

బండి మీద దింపుతానని నమ్మించి..
వృద్ధురాలి గొలుసు లాక్కెళ్లిన దొంగ

దుండిగల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రికి వచ్చి వెళుతున్న వృద్ధురాలికి మాయమాటలు చెప్పిన దొంగ పట్టపగలే ఆమె మెడలోని పుస్తెలతాడు లాకెళ్లాడు. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బౌరంపేట గ్రామానికి చెందిన చింతకింది శంకరమ్మ (65) బౌరంపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చింది. తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో ఓ దొంగ మాటలు కలిపి, బండిపైన ఇంటి వద్ద దింపుతానని నమ్మించాడు.

కొంత దూరం తీసుకువెళ్లి మెడలో ఉన్న ఐదు తులాల బంగారపు పుస్తెల తాడును లాకెళ్లాడు. దీంతో శంకరమ్మ కుటుంబ సభ్యులు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు గ్రామంలో ఉన్న సీసీ కెమెరాలను జల్లెడ పడుతున్నారు.



ఆస్పత్రి నుంచి వృద్ధురాలిని బయటకు తీసుకొస్తున్న దొంగ(సీసీ ఫుటేజీ)

సంక్రాంతి సందడి



రమ్యగ్రౌండ్‌లో భోగి మంటకు ఏర్పాట్లు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని రమ్యగ్రౌండ్‌లో సోమవారం ఉదయం 6 గంటలకు భోగి మంట వేస్తున్నట్లు అధ్యక్షులు కట్టా నరసింగరావు ఓ ప్రకటనలో తెలిపారు. కేపీహెచ్‌బీలో 30 అడుగుల ఎత్తుభోగి మంటకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. హిందూ సంస్కృతి, సంప్రదాయలను భావితరాలకు తెలియజేసేందుకు తమవంతు ప్రయ త్నం చేస్తున్నామన్నారు. కేపీహెచ్‌బీ పరిసర ప్రాంత ప్రజలు భోగి మంట కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

నూతన వస్త్రాలు పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రాందేవ్‌రావు హాస్పిటల్‌లో పనిచేస్తున్న 350 మందికి సంక్రాంతిని పురస్కరించుకొని ఆదివారం హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా.కమలాకర్ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. హాస్పిటల్ అభివృద్ధిలో భాగస్వామ్యమైన సిబ్బందికి తమ తల్లిదండ్రులు కృష్ణారావు, కమల జ్ఞాపకార్థం దుస్తులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీఈవో డా.యోబు, హాస్పిటల్ యాజమాన్యం విక్రమ్ దేవ్ రావు, మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

బాలానగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ కనకదుర్గా ఆలయ రోడ్డులో ఆదివారం కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

ఎల్లమ్మబండలో..



ముగ్గులు వేస్తున్న మహిళలు

హైదర్‌నగర్: ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ముగ్గులు వేసిన మహిళలను అభినందించారు. అనంతరం విజేతలకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికే కాకుండా తర్వాత రెండు స్థానాల్లో నిలిచిన వారికి జగదీశ్వర్‌గౌడ్ సొంతంగా నగదు బహుమతులు అందజేశారు.



మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ప్రజా సంక్షేమమే లక్ష్యం

● పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కొంగర కలాన్‌లోని రంగారెడ్డిజిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగిన సమావేశ మందిరంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ పథకాల అమలుపై రంగారెడ్డిజిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషిచేయాలన్నారు. ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు అధికారుల బృందాలు పర్యటించి అర్హుల ను గుర్తిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు అందుతాయన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

మియాపూర్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, పార్టీ నాయకులకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి మెలసి సోదరభావంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

జర్నలిస్టుల ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

హైదర్‌నగర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వివేకానందనగర్‌లోని బండారు ఆస్పత్రి యాజమాన్యం జర్నలిస్టుల కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లాశాఖ, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరానికి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ఎంతో మానసిక ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల పాత్ర సమాజానికి అత్యంత అవసరమన్నారు. అనంతరం ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ సుశృత్‌కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరితపించే జర్నలిస్టుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ శిబిరంలో ఈకో, టుడీఇకో, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలతో పాటు గుండె సంబంధిత అన్ని పరీక్షలు నిర్వహించారు. సుమారు 60 మంది జర్నలిస్టులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ తరఫున, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ తరఫున ఆస్పత్రి నిర్వాహకులు, వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ముగ్గుల విజేతలకు బహుమతులు అందజేస్తున్న జగదీశ్వర్‌గౌడ్, పట్వారీ శశిధర్

సంక్రాంతి ముగ్గుల పోటీలు

హైదర్‌నగర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ముగ్గులు వేసిన మహిళలను అభినందించారు. అనంతరం విజేతలకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికే కాకుండా తర్వాత రెండు స్థానాల్లో నిలిచిన వారికి జగదీశ్వర్‌గౌడ్ తన సొంతంగా నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



ఫంక్షన్‌హాల్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

త్వరలో పీజేఆర్‌నగర్ వాసుల కల నెరవేరుతుంది

● కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్‌లో రూ.2కోట్లతో ఫంక్షన్‌హాల్, రూ.కోటి అంచనా వ్యయంతో చేపట్టబోయే చిల్డ్రన్స్ పార్కు నిర్మాణ పనులను ఆదివారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్‌నగర్ కాలనీలో జరుగుతున్న చిల్డ్రన్ పార్కు సుందరీకరణ, ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కాలనీవాసుల చిరకాల కోరిక త్వరలోనే తీరుతుందన్నారు. స్థానికంగా ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, కాశినాథ్ యాదవ్, సిహెచ్ భాస్కర్, మహేష్, సంతోష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.40, పచ్చి మిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.40, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.45, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.37, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.48, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.45, ఆలుగడ్డ రూ.32, కీర రూ.31, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.65, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.35, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-10, చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.6, చిలగడ దుంప రూ.30, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.320, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.65, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

మెరుగైన వైద్యం అందేనా!

● లింగంపల్లి ఆరోగ్యకేంద్రంలో సిబ్బంది కొరత
● మౌలిక సదుపాయాల లేమి
● జిల్లా వైద్యాధికారి చొరవతో మెరుగుపడనున్న వైద్యసేవలు

గచ్చిబౌలి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చాలా కాలంగా రెగ్యులర్ వైద్యాధికారి లేకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో ఇక్కడ ఉన్న వైద్యాధికారి బదిలీపై వెళ్లడంతో శంకర్‌పల్లి వైద్యాధికారి అన్నపూర్ణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఇక్కడ సమస్యలు మొదలయ్యాయి. నిత్యం వందలమంది రోగులు, ఆస్పత్రికి రావడంతో వైద్యులు అందుబాటులో లేక సకాలంలో వైద్యసేవలు అందడం లేదు. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కింద సుమారు 24 ఉపకేంద్రాలు కూడా ఉన్నాయి. వీటిపై పూర్తిస్థాయి పర్యవేక్షణ కొరవడింది. శంకర్‌పల్లి ఆస్పత్రి రెగ్యులర్ డాక్టర్‌ను లింగంపల్లి అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఇక్కడ, అక్కడ పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించలేక పోవడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి వీఐపీల తాకిడి కాస్త ఎక్కువే ఉంటుంది. ఈకార్యక్రమంలో వైద్యాధికారి పాల్గొన్నాల్సి ఉంటుంది. దీంతో వైద్యసేవలు సక్రమంగా అందించలేక పోయారు. బస్తీదవాఖానాలకు చెందిన వైద్యులు ఎవరో ఒకరు నిత్యం లింగంపల్లి ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో బస్తీ దవాఖానాల్లో కూడా సమస్య మొదలైంది.



శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

స్టాఫ్ నర్సుల కొరత..

లింగంపల్లి ఆరోగ్యకేంద్రంలో గతంలో ఐదుగురు స్టాఫ్‌నర్సులు ఉండేవారు. వారంతా పదోన్నతులు పొంది ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో ప్రస్తుతం ఒక్కరే సేవలు అందిస్తున్నారు. దీంతో ఆరోగ్యకేంద్రంలో గర్భిణీలు, నవజాత శిశువులకు పరీక్షలు, వ్యాక్సిన్ల కోసం వచ్చే వారికి సేవలు అందించడంలో కొంత ఆలస్యం, నిర్లక్ష్యం కూడా జరుగుతోంది. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనికి తోడు మౌలిక సదుపాయాల కొరత కూడా ఉంది. దీంతో వైద్యులు, సిబ్బంది, రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రికి రెగ్యులర్ వైద్యాధికారి లేకపోవడంతో సిబ్బంది అరకొర సేవలు అందించేవారు.

తాగు, వాడుక నీటి కొరత..

ఆస్పత్రి ఆవరణలో గతంలో ఏర్పాటు చేసిన బోరు బావి నుంచి నీరు రాకపోవడం, జీహెచ్ఎంసీ సరఫరా చేసే నీరు రోజువిడిచి రోజు రావడంతో నీటి సమస్య తీవ్రంగా ఉంది. రోగుల తాకిడి ఎక్కువగా ఉండడంతో నీరులేక ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి పంపు, ఓవర్‌హెడ్‌ట్యాంక్ శుభ్రం చేయడం లేదు. మరోవైపు మరుగుదొడ్ల కొరతతో పాటు ఉన్నవాటికి వాటర్ సదుపాయం లేక తీవ్ర దుర్వాసనతో వినియోగించలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఆస్పత్రికి నీటి సరఫరా సక్రమంగా అందించాలని, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరారు.

జిల్లా వైద్యాధికారి చొరవతో..

జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు ఆస్పత్రిని ఇటీవల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడి పరిస్థితి తెలుసుకొని దిద్దుబాటు చర్యలు చేపట్టారు. సిబ్బందికి సలహాలు సూచనలు అందజేశారు. రెగ్యులర్ వైద్యాధికారిని సైతం నియమించారు. ఇప్పటి నుంచి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదేవిధంగా స్టాఫ్ కొరతను తీర్చే ప్రయత్నం చేస్తామని, ఉన్న వారు నిర్లక్ష్యం చేయకుండా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. త్వరలోనే స్టాఫ్ నర్సులను సైతం ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. దీంతో సక్రమంగా వైద్యసేవలు అందుతాయని ఈ ప్రాంత వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



గంగారంలో పీజేఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్



పాపిరెడ్డి కాలనీలో పీజేఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పీజేఆర్‌కు నివాళి

మియాపూర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహనేత పీజేఆర్ అని కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ కొనియాడారు. పీజేఆర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం హఫీజ్‌పేట డివిజన్ గంగారంలోని ఆయన విగ్రహానికి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. తాము రాజకీయంగా ఎదగడానికి ఆయనే కారకులని, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రవికుమార్‌నాయి, రాష్ట్ర లేబర్‌సెల్ ఉపాధ్యక్షుడు నల్ల సంజీవ రెడ్డి, నాయకులు రవికుమార్, శేఖర్‌రెడ్డి, మన్నేపల్లి సాంబశివరావు, సౌందర్య రాజన్, సుధాకర్, శ్రీను, ప్రభాకర్, యాదయ్య, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

చందానగర్‌లో..

చందానగర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎల్‌పీ నేత, స్వర్గీయ పి.జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా చందానగర్ డివిజన్ గంగారంలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెర్రిపేటి జైపాల్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారానికి పీజేఆర్ చేసిన సేవలు ఎనలేనివని, ఆయన ఆశయసాధన కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

● పాపిరెడ్డి కాలనీలోని పీజేఆర్ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు నివాళులర్పించారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సీనియర్ నాయకులు కొండల్‌రెడ్డి, లింగారెడ్డి, శ్రీకళ, రామేష్, గోపాల్‌యాదవ్, బస్వరాజ్, కుంటుంబరావు, సైదులు కాశీనాథ్ తదితరులు నివాళులర్పించి పీజేఆర్ సేవలను కొనియాడారు.

పాపిరెడ్డికాలనీలో..

గచ్చిబౌలి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డికాలనీలోని పి.జనార్దన్‌రెడ్డి విగ్రహానికి స్థానికులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాపిరెడ్డికాలనీ సంక్షేమసంఘం అధ్యక్షుడు బద్దం కొండల్‌రెడ్డి, వార్డుమెంబర్ శ్రీకళ, రమేష్, గోపాల్‌యాదవ్, బస్వరాజ్, ఎస్‌పి రెడ్డి, కొండల్‌రెడ్డి, కుమార్, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్‌తో శేరిలింగంపల్లి ఆరంభటౌన్‌షిప్ అసోసియేషన్ ప్రతినిధులు

'ఆరంభ టౌన్‌షిప్‌కాలనీ వాసులకు అండగా ఉంటాం'

గచ్చిబౌలి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఆరంభటౌన్‌షిప్‌లో జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన నూతన అసోసియేషన్ ప్రతినిధులను సత్కరించి అభినందనలు తెలిపారు. ఆరంభ టౌన్‌షిప్‌కాలనీ వాసులకు అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరంభటౌన్‌షిప్ అధ్యక్షుడు లక్ష్మయ్య, వైస్‌ప్రెసిడెంట్ సత్యనారాయణరెడ్డి, జనరల్ సెక్రటరీ అనిల్‌కుమార్, జాయింట్ సెక్రటరీ సుధా, ట్రెజరర్‌లు రాజేంద్రప్రసాద్, రాజీవ్‌కుమార్, కాంచన కృష్ణ, గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బండి మీద దింపుతానని నమ్మించి.. వృద్ధురాలి గొలుసు లాక్కెళ్లిన దొంగ



ఆస్పత్రి నుంచి వృద్ధురాలిని బయటకు తీసుకువస్తున్న దొంగ (సీసీ ఫుటేజీ)

దుండిగల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఆస్పత్రికి వచ్చి వెళుతున్న వృద్ధురాలికి మాయమాటలు చెప్పిన దొంగ పట్టపగలే ఆమె మెడలోని పుస్తెలతాడు లాకెళ్లాడు. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బౌరంపేట గ్రామానికి చెందిన చింతకింది శంకరమ్మ (65) బౌరంపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చింది. తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో ఓ దొంగ మాటలు కలిపి, బండిపైన ఇంటి వద్ద దింపుతానని నమ్మించాడు. కొంత దూరం తీసుకువెళ్లి మెడలో ఉన్న ఐదు తులాల బంగారపు పుస్తెల తాడును లాకెళ్లాడు. దీంతో శంకరమ్మ కుటుంబ సభ్యులు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు గ్రామంలో ఉన్న సీసీ కెమెరాలను జల్లెడ పడుతున్నారు.

నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపల్‌లోని డబుల్ బెడ్‌రూమ్ గృహ ప్రారంభోత్సవానికి ఛైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి, కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాలమైన రెండు పడక గదులను నిర్మించి,నిరుపేదల ఆత్మగౌరవాన్ని కేసీఆర్ పెంచారన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మౌలిక సదుపాయాలతో పాటు బస్సు సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. కౌన్సిలర్లు శంబీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణయాదవ్, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, ఆనంద్, శంకర్‌నాయక్, కృష్ణ, జీతయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

మహిళాశక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలి

● ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి

జీడిమెట్ల, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మహిళా శక్తిని ప్రపంచానికి చాటిచెప్పాలని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి అన్నారు. జగద్గిరిగుట్ట మగ్ధూంనగర్‌లో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంబటి కృష్ణమూర్తి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలన్నారు. స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ లాంటి ఉక్కు మనిషి స్ఫూర్తితో మహిళా సాధికారతకు ఉద్యమించాలని కోరారు. ముగ్గుల పోటీలు నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు గుంజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళాశక్తిని వెలుగులోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఏఐసీసీ సభ్యులు డాక్టర్ చింతల యాదగిరి, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి బూదాల అమర్‌బాబు, జాతీయ ఆర్గనైజర్ నాగరాజు, అంబటి రాణి, మేడ్చెల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాచనోళ్ల లక్ష్మీ, జ్యోతి పాల్గొన్నారు.

తల్లీ కూతురు అదృశ్యం

పేట్‌బషీరాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): తల్లీ కూతురు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైయ్యారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన సునీల్‌కుమార్ గోస్వామి కుటుంబ సభ్యులతో వలస వచ్చి, మేడ్చల్ జిల్లా దేవరాంజల్ గ్రామంలో నివాసం ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 11న పుష్పకుమారి (27), కూతురు లక్ష్మి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టు పక్కల వెతికినా, తెలిసిన వారిని అడిగినా ప్రయోజనం లేదు. దీంతో భర్త పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యానికి బానిసైన వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : మద్యానికి బానిసైన ఓ వ్యక్తి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పెద్దపల్లి జిల్లా ధర్మకుంట గ్రామానికి చెందిన సుధాకర్ (40) బతుకు దెరువు కోసం వచ్చి కొంపల్లి మున్సిపల్‌లోని ఒక వసతి గృహంలో భోజనం చేసేందుకు మాట్లాడుకొని, భోజనం అయిన తరువాత కొంపల్లిలోని బ్రిడ్జి కింద పుట్‌పాత్‌పై నిద్రపోయేవాడు. అతడు రోజూ మద్యం సేవిస్తూ ఉండేవాడని, ఆదివారం ఉదయం మృతి చెంది ఉండగంతో గమనించిన మున్సిపల్ సిబ్బంది పోలీసులకు తెలియ జేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి వివరాలను సేకరించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అతని కుటుంబ సభ్యులు ఫిర్యాదులో మద్యం సేవించి, అనారోగ్యంతో చనిపోయాడని పేర్కొన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



శివకుమార్ (ఫైల్)

రాజేంద్రనగర్, జనవరి12 (ఆంధ్రజ్యోతి) : అర్ధరాత్రి వేళ జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ప్రైవేటు విద్యాసంస్థలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే శివకుమార్ (26) అనే యువకుడు దుర్మరణం చెందాడు. బైక్ డివైడర్‌ను ఢీకొనడంతో తలకు బలమైన గాయమై మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలో నివాసం ఉంటున్న శివకుమార్, సంగీత భార్యాభర్తలు. వీరికి ఏడాది క్రితం వివాహం అయింది. శివకుమార్ పాతనగరంలోని ఓ విద్యాసంస్థలో పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి 10 గంటల సమయంలో బుద్వేల్‌లో ఉండే స్నేహితుడి ఇంటికి వెళుతున్నానని చెప్పి బైక్ పై ఇంట్లో నుంచి బయలుదేరాడు. రాత్రి రెండు గంటల వరకు స్నేహితుని ఇంట్లో ఉండి తిరిగి ఉప్పర్‌పల్లి వెళుతుండగా వెటర్నరీ కళాశాల సమీపంలో రోడ్డు డివైడర్‌ను ఢీకొని కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. రాజేంద్రనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

సంక్రాంతి సందడి



రమ్యగ్రౌండ్‌లో భోగి మంటకు ఏర్పాట్లు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని రమ్యగ్రౌండ్‌లో సోమవారం ఉదయం 6 గంటలకు భోగి మంట వేస్తున్నట్టు అధ్యక్షులు కట్టా నరసింగరావు ఓ ప్రకటనలో తెలిపారు. కేపీహెచ్‌బీలో 30 అడుగుల ఎత్తుభోగి మంటకు ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. హిందూ సంస్కృతి, సంప్రదాయలను భావితరాలకు తెలియజేసేందుకు తమవంతు ప్రయ త్నం చేస్తున్నామన్నారు. కేపీహెచ్‌బీ పరిసర ప్రాంత ప్రజలు భోగి మంట కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

సంక్రాంతికి నూతన వస్త్రాలు పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రాందేవ్‌రావు హాస్పిటల్‌లో పనిచేస్తున్న 350 మందికి సంక్రాంతిని పురస్కరించుకొని ఆదివారం హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా.కమలాకర్ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. హాస్పిటల్ అభివృద్ధిలో భాగస్వామ్యమైన సిబ్బందికి తమ తల్లిదండ్రులు కృష్ణారావు, కమల జ్ఞాపకార్థం దుస్తులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీఈవో డా.యోబు, హాస్పిటల్ యాజమాన్యం విక్రమ్ దేవ్ రావు, మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

బాలానగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ కనకదుర్గా ఆలయ రోడ్డులో ఆదివారం కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

ఎల్లమ్మబండలో..



ముగ్గులు వేస్తున్న మహిళలు

హైదర్‌నగర్: ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ముగ్గులు వేసిన మహిళలను అభినందించారు. అనంతరం విజేతలకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికే కాకుండా తర్వాత రెండు స్థానాల్లో నిలిచిన వారికి జగదీశ్వర్‌గౌడ్ సొంతంగా నగదు బహుమతులు అందజేశారు.



పనులకు శంకుస్థాపన చేసిన చైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి

మెరుగైన సదుపాయాలు కల్పించడమే ధ్యేయం

● చైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి

దుండిగల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి అన్నారు. మున్సిపాలిటీ పరిధి, మల్లంపేట్ 26వ వార్డు కేవీఆర్ వ్యాలీలో ఆది వారం రూ. 70 లక్షలతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు, రూ. 35 లక్షలతో సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, ఫాక్స్ డైరెక్టర్ జీతయ్య, దూలపల్లి కౌన్సిలర్ కిరణ్, నాయకులు తిరుమలేష్, భిక్షపతి, శ్రీశైలం, మల్లేష్ పాల్గొన్నారు.



మెమెంటో అందజేత

గాంధీనగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వికలాంగుడికి మెమోంటోను అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద, కార్పొరేటర్ బీ.విజయ్ శేఖర్‌గౌడ్, స్వామి వివేకానంద్ యూత్ అధ్యక్షుడు లక్ష్మీనాధ్

నేనున్నానని.. మీకేం కాదని!

- మానసిక దివ్యాంగులకు ఆపద్బంధువు సాలేహా బేగం
- దాతలు, కుటుంబసభ్యుల సహకారంతో ఆశ్రమం నిర్వహణ
- పుణికిపుచ్చుకున్న మానవత్వం

కుత్బుల్లాపూర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మానవత్వం మరిచి... బుక్కెడన్నం పెట్టలేక తల్లిదండ్రులనే రోడ్డున పడేస్తున్న రోజులివి. అలాంటిది ఓ మహిళ తానున్నానంటూ మానసిక దివ్యాంగులకు ఆపద్బంధువు అవుతున్నారు. మతిస్థిమితం సరిగాలేని వారిని పోషించలేక, చూసుకోలేక వదిలేస్తున్న వారిని అక్కున చేర్చుకుని పట్టెడన్నం పెడుతూ వారి ఆకలి బాధ తీరుస్తున్నారు. వివరాలలోకి వెళితే... కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హెచ్‌ఎంటీ కాలనీకి చెందిన సాలేహాబేగం పదవ తరగతి పూర్తి చేశారు. ఆమె తల్లి షంషాదిబేగం హెచ్‌ఎంటీ బల్బ్ కంపెనీ పాత భవనంలో నిర్మాన్ ఆశ్రమం నిర్వహించేవారు. ఆమె వయసు పైబడటంతో తల్లి చేసే సేవను తాను కూడా పుణికిపుచ్చుకుని ముందుకెళ్తోంది. 45మందితో ప్రారంభమైన ఈ ఆశ్రమాన్ని ఆర్థిక ఇబ్బందుల కారణంతో కేవలం 20 మందికి మాత్రమే సేవ చేస్తూ నిర్వహిస్తోంది. ఎలాంటి ఒడిదొడుకులు వచ్చినా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగుతోంది. మానసిక దివ్యాంగుల తల్లిదండ్రులు వారిని చూసుకోలేక వీరికి అప్పగిస్తున్నారు. దివ్యాంగులకు వచ్చే పింఛన్‌లో కొంత మాత్రమే ఇస్తుండగా మిగతా ఖర్చులను దాతల సహకారంతో ఆమె నెట్టుకొస్తోంది. ఇందులో ఉంటున్న ప్రతి ఒక్కరికి అన్నీ తానై సపర్యలు చేస్తున్నారు సాలేహాబేగం. వారి ఆరోగ్యానికి బరోసానిస్తూ.. సహనానికి మారు పేరుగా నిలుస్తూ సేవలు చేస్తున్న ఆమెను పలువురు అభినందిస్తున్నారు.



హెచ్‌ఎంటీలోని నిర్మాన్ ఆశ్రమం



ఆరుబయట సేదదీరుతున్న మానసిక దివ్యాంగులు



మానసిక దివ్యాంగుడికి భోజనం వడ్డిస్తున్న సాలేహాబేగం

వారితోనే ఆమె భోజనం..

సాలేహాబేగం నిర్వహిస్తున్న ఆశ్రమంలోని వారందరికి వారానికోసారి చికెన్, గుడ్లు, శాఖాహారంతో భోజనం పెడతారు. ఆమె ఆశ్రమంలోనే ఉంటూ వారితో భోజనం చేయడం నిత్యకృత్యంగా మార్చుకుంది.

సోనూసూద్ ప్రశంస

మానసిక దివ్యాంగులను అక్కున చేర్చుకోవడమే కాకుండా సపర్యలు చేస్తున్న సాలేహాబేగం సేవలను నటుడు సోనూసూద్ గుర్తించారు. నగరంలోని పబ్లిక్ గార్డెన్‌లో ఇటీవల జరిగిన కార్యక్రమానికి పిలిపించి ఆమె చేస్తున్న సేవలకు అవార్డును అందజేశారు. తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.

విద్యాదానం

హెచ్‌ఎంటీ కాలనీకి చెందిన రవి, రేఖ దంపతులు స్థానికంగా వాచ్‌మెన్‌గా పని చేసేవారు. వీరికి అవినాష్(11) అనే బాలుడు జన్మించాడు. నాలుగు సంవత్సరాల క్రితం తండ్రి రవి కామెర్లతో చనిపోగా సాలేహాబేగం అవినాష్‌ను చేరదీసింది. ప్రస్తుతం ఓ ప్రైవేట్ స్కూల్లో దాత సహకారంతో రెండవ చదివిస్తూ సొంత కొడుకులా చూసుకుంటుంది.



సాలేహాబేగం చదివిస్తున్న అవినాష్

మనోధైర్యంతో ముందుకెళ్తున్నా

ఆశ్రమాన్ని మా అమ్మ నిర్వహించేది. ఆమెకు వయసు మీదపడటంతో నేను బాధ్యత తీసుకున్నాను. ఆమె స్ఫూర్తితో ముందుకెళ్తున్నా. గతంలో దాతల సహకారంతో బాగానే నడిచేది. కానీ ఇప్పుడు ఆర్థిక ఇబ్బందులు రావడంతో కష్టతరంగా మారింది. ప్రస్తుతం 20 మందికి మాత్రమే సేవ చేస్తున్నాను. దాతల సహకారంతో పాటు నటుడు సోనూసూద్ ఇచ్చిన మనోధైర్యంతోనే ముందుకెళ్తున్నా. మానవతావాదులు సహకరిస్తారని ఆశిస్తున్నా.



\- సాలేహాబేగం, నిర్వాహకురాలు

సంతోషంగా ఉంటున్నాం

నేను చిన్నతనం నుంచి ఇక్కడే ఉంటున్నా. ఆరోగ్యం సరిగా లేకపోవడంతో మా తల్లిదండ్రులు ఇక్కడికి పంపించారు. మేడం మంచిగా చూసుకుంటుంది. నాతో పాటు చాలామంది ఇక్కడ సంతోషంగా ఉంటున్నాం.



\- సునీల్, ఆశ్రమంలోని యువకుడు

స్వామి వివేకానంద జయంతి వేడుకలు



బౌరంపేటలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



మున్సిపల్ కార్మికులతో కలిసి బౌరంపేట్ చౌరస్తాలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి



నిజాంపేట్‌లో వివేకానంద చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘన నివాళులు అర్పించిన బీజేపీ నాయకుడు ఎస్.మల్లారెడ్డి

యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

దుండిగల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్ఠను విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అని ఆయన ఆశయాలను పలువురు నాయకులు కొనియాడారు.

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్‌లోని పలు పార్టీ నాయకులు పలు ప్రాంతాల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా బౌరంపేటలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు, ఆలోచనలు దేశానికి ఆయన ఇచ్చిన గొప్ప సాంస్కృతిక సంపద అని కొనియాడారు.



రంగారెడ్డినగర్‌లో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, దుప్పట్లను పంపిణీ చేసిన కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్, యూత్ సభ్యులు

ప్రజల సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సూరారం సంజయ్ గాంధీ నగర్‌కు చెందిన వివేకానంద్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్ క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీ సమస్యలను ఎమ్మెల్యేకు కమిటీ సభ్యులు వివరించారు. ఆయనను కలిసిన వారిలో కమిటీ సభ్యులు బి. లక్ష్మీనారాయణ జి.భద్రప్ప, శ్రీనివాస్, వెంకటేష్, ప్రసాద్, నర్సింహచారి, అంజయ్య, చారి, బక్కప్ప, జగదీష్ ఉన్నారు.

మరో కార్యక్రమంలో

శ్రీవిరాట్ విశ్వకర్మ, విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సంఘం సభ్యులతో కలిసి పేట్‌బషీరాబాద్ క్యాంప్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, అధ్య క్షులు బాలురాజు చారి, ఉపేంద్రాచారి, ఉమామహేశ్వరచారి, భిక్షపతి, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ఐద్వా, డీవైఎఫ్ఐ, సీఐటీయూల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

షాపూర్‌నగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సంక్రాంతిని పురస్కరించుకొని ఐద్వా, డీవైఎఫ్ఐ, సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని సీపీఎం కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు నిర్వహించిన పోటీల్లో మహిళలు పాల్గొన్నారు. ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందజేసినట్లు డీవైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ తెలిపారు. పోటీల్లో సంజయ్‌గాంధీనగర్, షాపూర్‌నగర్, కళావతినగర్, న్యూషాపూర్‌నగర్, మార్కండేయనగర్, నెహ్రూనగర్ తదితర ప్రాంతాలకు చెందినవారు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి రావుల స్వాతి, పి.అంజయ్య, కుమ్మరి శ్రీను, కరుణాకర్, మహిళా సంఘం నాయకులు, నాయకులు బి.శ్రీ నివాస్, సైదులు, మైసయ్య, నవీన్, సీపీఎం మండల నాయకులు బి.సత్యం, జి.వెంకన్న, పి.శంకర్, న్యాయనిర్ణేతలు కె.లక్ష్మీ, సింధు, ఉమాలు పాల్గొన్నారు.

నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే

దుండిగల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు.

దుండిగల్ మున్సిపల్‌లోని డబుల్ బెడ్‌రూమ్ గృహ ప్రారంభోత్సవానికి చైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి, కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాలమైన రెండు పడక గదులను నిర్మించి,నిరుపేదల ఆత్మగౌరవాన్ని కేసీఆర్ పెంచారన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మౌలిక సదుపాయాలతో పాటు బస్సు సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణయాదవ్, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, ఆనంద్, శంకర్‌నాయక్, కృష్ణ, జీతయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సాయి పంతులు

ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు

జీడిమెట్ల, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట ఇందిరాగాంధీ విగ్రహం చౌరస్తాలో ఆదివారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు వల్లపు శ్రవణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు సాయికుమార్ పంతులు పాల్గొని కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పరితపించే నాయకురాలు ప్రియాంకాగాంధీ అన్నారు. పార్టీ బలోపేతానికి కష్టపడుతూ, అందరిని ఏకతాటిపై నడుపుతున్న ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ,జగద్గిరిగుట్ట డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగౌడ్, రావి, త్రినాథ్, కిషోర్, భరత్‌పటేల్, సునీల్ పాల్గొన్నారు.

మహిళాశక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలి

● అంబటి కృష్ణమూర్తి

జీడిమెట్ల, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మహిళా శక్తిని ప్రపంచానికి చాటిచెప్పాలని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి అన్నారు. జగద్గిరిగుట్ట మగ్దూంనగర్‌లో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంబటి కృష్ణమూర్తి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలన్నారు.

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ లాంటి ఉక్కుమనిషి స్ఫూర్తితో మహిళా సాధికారతకు ఉద్యమించాలని కోరారు. ముగ్గుల పోటీలు నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు గుంజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళాశక్తిని వెలుగులోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఏఐసీసీ సభ్యులు డాక్టర్ చింతల యాదగిరి, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి బూదాల అమర్‌బాబు, జాతీయ ఆర్గనైజర్ నాగరాజు, అంబటి రాణి, మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాచనోళ్ల లక్ష్మీ, జ్యోతి పాల్గొన్నారు.



ముగ్గుల పోటీకి ముఖ్య అతిథిగా హాజరైన అంబటి కృష్ణమూర్తి

క్రైమ్ కార్నర్

బండి మీద దింపుతానని నమ్మించి.. వృద్ధురాలి గొలుసు లాక్కెళ్లిన దొంగ

దుండిగల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఆస్పత్రికి వచ్చి వెళుతున్న వృద్ధురాలికి మాయమాటలు చెప్పిన దొంగ పట్టపగలే ఆమె మెడలోని పుస్తెలతాడు లాకెళ్లాడు. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బౌరంపేట గ్రామానికి చెందిన చింతకింది శంకరమ్మ (65) బౌరంపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చింది. తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో ఓ దొంగ మాటలు కలిపి, బండిపైన ఇంటి వద్ద దింపుతానని నమ్మించాడు. కొంత దూరం తీసుకువెళ్లి మెడలో ఉన్న ఐదు తులాల బంగారపు పుస్తెల తాడును లాకెళ్లాడు. దీంతో శంకరమ్మ కుటుంబ సభ్యులు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు గ్రామంలో ఉన్న సీసీ కెమెరాలను జల్లెడ పడుతున్నారు.



ఆస్పత్రి నుంచి వృద్ధురాలిని బయటకు తీసుకువస్తున్న దొంగ (సీసీ ఫుటేజి)

తల్లీ కూతురు అదృశ్యం

పేట్‌బషీరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : తల్లీ కూతురు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైయ్యారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన సునీల్‌కుమార్ గోస్వామి కుటుంబ సభ్యులతో వలస వచ్చి, మేడ్చల్ జిల్లా దేవరాంజల్ గ్రామంలో నివాసం ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 11న పుష్పకుమారి (27), కూతురు లక్ష్మి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టు పక్కల వెతికినా, తెలిసిన వారిని అడిగినా ప్రయో జనం లేదు. దీంతో భర్త పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



తల్లీ, కూతురు

మద్యానికి బానిసైన వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : మద్యానికి బానిసైన ఓ వ్యక్తి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పెద్దపల్లి జిల్లా ధర్మకుంట గ్రామానికి చెందిన సుధాకర్ (40) బతుకు దెరువు కోసం వచ్చి కొంపల్లి మున్సిపల్‌లోని ఒక వసతి గృహంలో భోజనం చేసేందుకు మాట్లాడుకొని, భోజనం అయిన తరువాత కొంపల్లిలోని బ్రిడ్జి కింద ఫుట్‌పాత్‌పై నిద్రపోయేవాడు. అతడు రోజూ మద్యం సేవిస్తూ ఉండేవాడని, ఆదివారం ఉదయం మృతి చెంది ఉండగంతో గమనించిన మున్సిపల్ సిబ్బంది పోలీసులకు తెలియ జేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి వివరాలను సేకరించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అతని కుటుంబ సభ్యులు ఫిర్యాదులో మద్యం సేవించి, అనారోగ్యంతో చనిపోయాడని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్లు ఇలా.. ప్రయాణం చేసేదెలా?



గుంతలమయంగా రహదారులు

పేట్‌బషీరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి మున్సిపాలిటీలోని రోడ్లు అధ్వానంగా మారాయి. జయభేరి తదితర ప్రాంతాల రహదారుల నిర్వహణపై తీవ్ర నిర్లక్ష్య కారణంగా ఐదేళ్ల పాలనలో కనీసం రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చ లేదని, ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. ఎక్కడ చూసినా కంకరతేలిన గుంతలే దర్శనమిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటి వరకు రోడ్లు వేసిన దాఖలాలు లేవు. పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు వసూళ్లు చేస్తూ, కనీసం పేదలు నడవడానికి సరైన రోడ్డును నిర్మించకపోవడం ఏమిటని పాలవర్గం తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి రహదారుల గుండా ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర భయాందళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో స్కూళ్లు ఉండటంతో పెద్దసంఖ్యలో ద్విచక్ర వాహనాలపై విద్యార్థులను తీసుకువెళతుంటారని, దగ్గరకు వచ్చే వరకు గుంతలు తెలియకపోవడంతో వాహనం అదుపు తప్పి కింద పడటంతో, గాయాలు పడిన సంఘటనలు కోకొల్లు ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. రాత్రి సమయంలో దూరప్రాంతాల నుంచి వచ్చేవారు గుంతలను గుర్తించలేక, కింద పడి గాయాలైన సంఘటనలు ఉన్నాయని స్థానిక ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



గుంతలు కారణంగా మెల్లగా వెళుతున్న వాహనదారులు

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు

రోడ్లను బాగుచేయాలని మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా సమస్యలు పరిష్కారానికి నోచుకో వడం లేదు ప్రభుత్వాలు మారినా అధికారుల తీరు మారడం లేదని కాలనీ వాసులు పేర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి, తక్షణమే రహదారులను నిర్మించాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.